# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం


తుంగతుర్తి : అన్నారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అధికారులు

తుంగతుర్తి, అక్టోబర్ 18 : మండలంలోని అన్నారం, గొట్టిపర్తి, వెంపటి గుడి తండాల్లో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీఎం నర్సయ్యగౌడ్ మాట్లాడుతూ.. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గిట్టుబాటు ధర పొందాలంటే తేమ, రాళ్లు లేని ధాన్యాన్ని తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో సీసీ గిరి, సంఘబంధ సభ్యులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లకు సిద్ధం కావాలి..

నూతనకల్ : మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సిద్ధం కావాలని తాసీల్దార్ శ్రీనివాస్‌రావు సిబ్బందిని ఆదేశించారు. తాసీల్దార్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ, ఐకేపీ, పీఏసీఎస్ సిబ్బందితో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. స్థలాలను గుర్తించి, తూకం యంత్రాలను, గోనె సంచులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. రేపటిలోగా అన్ని చోట్ల కేంద్రాలను ప్రారంభించాలని ఆధికారులకు సూచించారు. సమావేశంలో ఏపీఎం కరుణాకర్, ఏఓ మురళిబాబు, పీఏసీఎస్ సీఈఓ సమ్మెట వెంకన్న పాల్గొన్నారు.

## నాగారం మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు..

నాగారం : మండలంలో 13 ధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరలో ప్రారంభించనున్నట్లు జాజిరెడ్డిగూడెం మండల ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, తిరుమలగిరి ప్రాథమిక సహకార చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, ఏపీఎం తరాల శోభారాణి వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. నాగారం, వర్ధమానుకోట, మాచిరెడ్డిపల్లి, ఫణిగిరి, మామిడిపల్లి, ఈటూరు, డి.కొత్తపల్లి, పస్తాల, నాగారం బంగ్లా, లక్ష్మాపురం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరలో ప్రారంభిస్తామని వెల్లడించారు.

## రామలింగేశ్వరాలయంలో చోరీ

మద్దిరాల, అక్టోబర్ 18 : మండల కేంద్రంలోని పార్వతీరామలింగేశ్వరస్వామి ఆలయంలో చోరీ జరిగిన సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. గుడిలోని నంది, అశ్వ వాహనాలు రెండేసి చొప్పున, శేష వాహనం, గొడుగు, గంటలు, గంగాళాలు, పురాతన వస్తువులు చోరీకి గురైనట్లు ఆలయ అర్చకుడు రాజోలు ప్రసాద్‌శర్మ గుర్తించారు. చోరీ ఘటనపై ఆలయ చైర్మన్ యెల్లు శివారెడ్డి ఫిర్యాదు చేయగా ఎస్‌ఐ రవీందర్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## నేడు నాగారం సర్వసభ్య సమావేశం

నాగారం, అక్టోబర్ 18 : మండల సర్వసభ్య సమావేశాన్ని గురువారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ గాలి శోభారాణి తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ.. ఎంపీపీ కూరం మణీవెంకన్న అధ్యక్షతన ఎంపీడీఓ కార్యాలయంలో నేడు ఉదయం 11 గంటలకు సమావేశం జరుగనున్నట్లు చెప్పారు.

## బీమాపై గీత కార్మికులకు అవగాహన కల్పించాలి

- గౌడ జన హక్కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బుచ్చయ్యగౌడ్

నూతనకల్, అక్టోబర్ 18 : రాష్ట్ర ప్రభుత్వం కల్లు గీత కార్మికులకు అందిస్తున్న బీమాపై ఎక్సైజ్ అధికారులు అవగాహన కల్పించాలని గౌడ జన హక్కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బిక్కి బుచ్చయ్యగౌడ్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. బీమా పొందడానికి కావాల్సిన అర్హతలు, ఎలా పొందాలనే విషయాలపై అధికారులు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో నాయకులు మల్లయ్య, రామచంద్రు, ఉప్పలయ్య, శేఖర్, రమేశ్, నాగలింగం, వీరేషం పాల్గొన్నారు.


మద్దిరాల : రెడ్డిగూడెం గ్రామంలో కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తున్న రైతు బంధు సమితి జిల్లా కో-ఆర్డినేటర్ ఎస్‌ఏ రజాక్


తుంగతుర్తి : సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు సీతయ్య

# గాదరి కిశోర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

- బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు సీతయ్య

తుంగతుర్తి, జూన్ 18 : ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. మండలంలోని గొట్టిపర్తి గ్రామంలో బుధవారం గ్రామ శాఖ అధ్యక్షుడు బర్ల సోమన్న ఆధ్వర్యంలో బూత్ స్థాయి సమావేశాన్ని నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే కిశోర్ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలన్నారు. అలాగే ఈ 29న తిరుమలగిరి మండల కేంద్రంలో జరిగే సీఎం కేసీఆర్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద వెంకన్న, ఎంపీటీసీ కేతిరెడ్డి లత, ఉప సర్పంచ్ హరిబాబు, మార్కెట్ డైరెక్టర్ తాళ్లపల్లి యాదగిరి, బూత్ ఇన్‌చార్జీలు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## మెజారిటీ లక్ష్యంగా పనిచేయాలి ..

అడ్డగూడూరు : ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ మూడోసారి గెలుపే లక్ష్యంగా పని చేయాలని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని చిర్రగూడూరు, కోటమర్తి, చౌళ్లరామారం గ్రామాల్లో బూత్‌స్థాయి ఇన్‌చార్జీల సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య, జడ్పీటీసీ శ్రీరాముల జ్యోతీఅయోధ్య, సింగిల్ విండో చైర్మన్ పోన్నాల వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చౌగోని సత్యంగౌడ్, గ్రంథాలయ చైర్మన్ పాశం విష్ణువర్ధన్, నాయకులు కమ్మంపాటి పరమేశ్, మెట్టు భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోతో అన్ని వర్గాలకు ప్రయోజనం..

మోత్కూరు : బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోతో సమాజంలోని అన్ని వర్గాల వారికి ప్రయోజనం చేకూరనున్నదని ఆ పార్టీ మండలాధ్యక్షుడు పొన్నెబోయిన రమేశ్ అన్నారు. మోత్కూరు మండలంలోని పొడిచేడు, ముశిపట్లలో గ్రామ శాఖల ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. మూడోసారి సీఎంగా కేసీఆర్ హ్యాట్రిక్ సాధించడం కోసం రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు కొండ సోంమల్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు మల్లం అనిత, ఆయా గ్రామాల బీఆర్‌ఎస్ అధ్యక్షులు బోయపల్లి సైదులు, నేర్లకంటి మత్స్యగిరి, నాయకులు శంకరమ్మ, సత్యనారాయణచౌదరి, దయాకర్‌రెడ్డి, తిరుమలేశ్ పాల్గొన్నారు.

## గెలుపులో భాగస్వాములు కావాలి..

మద్దిరాల : తుంగతుర్తి ఎమ్మెల్యేగా గాదరి కిశోర్ కుమార్ గెలుపులో బీఆర్‌ఎస్ కార్యకర్తలు భాగస్వాములు కావాలని రైతు బంధు సమితి జిల్లా కో-ఆర్డినేటర్ ఎస్‌ఏ రజాక్ అన్నారు. మండలంలోని రెడ్డిగూడెం, రామచంద్రాపురం గ్రామాల్లో బూత్ ఇన్‌చార్జీలు, వంద మంది ఓటర్ల ఇన్‌చార్జీలతో సమావేశం ఏర్పాటు చేసి దిశానిర్దేశం చేశారు. సమావేశాల్లో వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరామ్‌రెడ్డి, జిల్లా నాయకులు దుగ్యాల రవీందర్‌రావు, గుడ్ల వెంకన్న, ఆకుల ఉప్పలయ్య, సర్పంచ్ వెలుగు వెంకన్న, నాగెల్లి శ్రవణ్‌కుమార్, మారెల్లి యాకయ్య, షేక్ ఫరీద్‌పాషా, బెడిద వెంకన్న, తాందారి ప్రతాప్, చాపల వెంకన్న, బర్పటి నాగరాజు పాల్గొన్నారు.


అడ్డగూడూరులో ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి


మోత్కూరు : ముశిపట్లలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రమేశ్

# మహాలక్ష్మిదేవిగా దుర్గమ్మ


తిరుమలగిరిలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

తిరుమలగిరి, అక్టోబర్ 18 : దేవి శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. బుధవారం కనకదుర్గా అమ్మవారు భక్తులకు మహాలక్ష్మీదేవిగా దర్శనమిచ్చారు. తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో ఏర్పాటు చేసిన మండపంలో అమ్మవారికి మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నాగారం : వర్ధమానుకోట మెయిన్‌బజార్‌లో ఏర్పాటు చేసిన కనకదుర్గామాత విగ్రహం వద్ద మహిళలు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నోముల కొమరెల్లి రేణుక, కుమారస్వామి పద్మ దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో తిరుమలగిరి మార్కెట్ వైస్ చైర్మన్ యారాల రామ్‌రెడ్డి పాల్గొన్నారు.

అర్వపల్లి : అర్వపల్లి, జాజిరెడ్డిగూడెం, తిమ్మాపురం, కొమ్మాల, బొల్లంపల్లి గ్రామాల మండపాల వద్ద కమిటీ సభ్యులు, మహిళలు పూజలు నిర్వహించి అన్నదానం చేశారు.

బొడ్రాయిబజార్ : జిల్లా కేంద్రంలోని శ్రీరామ్‌నగర్ దుర్గామాత సెంటర్‌లో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో కాలనీకి చెందిన చిన్నారులు మాతృ వందనంలో భాగంగా తమ తల్లుల పాదాలు కడిగి పూలతో పూజలు నిర్వహించి ఆశీర్వాదం అందుకున్నారు.


బొడ్రాయిబజార్ : తల్లులకు పాదపూజ చేస్తున్న చిన్నారులు


అర్వపల్లి : కొమ్మాలలో పూజలు చేస్తున్న భక్తులు

## బతుకమ్మ సంబురాలు


కళాశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థులు, అధ్యాపకులు

మోత్కూరు, అక్టోబర్ 18 : మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం విద్యార్థులు అధ్యాపకులు బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. తీరొక్క పూలను సేకరించి బతుకమ్మలను పేర్చి కళాశాలలో ఆడి పాడారు. ప్రిన్సిపాల్ ప్రభాజస్టీస్, ఆధ్యాపకులు మంజూల, నర్సింహారెడ్డి, నర్సిరెడ్డి, అంజయ్య పాల్గొన్నారు.

## రైతులకు కోడెదూడల పంపిణీ

తిరుమలగిరి, అక్టోబర్ 18 : మండలంలోని వెలిశాల గ్రామంలో తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్ అగర్వాల్ ఆధ్వర్యంలో బుధవారం 10 మంది రైతులకు ఒక్కొక్కరికి రెండు చొప్పున కోడె దూడలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుకు పశు సంపద కంటే గొప్ప సంపద మరొకటి లేదన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆకుల వీరయ్య, గోశాల సూపరింటెండెంట్ దుర్గం రోజా, దేవేందర్, రైతులు పాల్గొన్నారు.

## రైతులు వేలిముద్ర నమోదు చేయించుకోవాలి : ఏఓ స్వప్న

మోత్కూరు, అక్టోబర్ 18 : వేలిముద్ర విధానం ద్వారా రైతులు ఆధార్ ప్రామాణీకరణ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి కె.స్వప్న అన్నారు. బుధవారం మండలంలోని అనాజీపురంలో రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వం వేలిముద్ర విధానం ద్వారానే పత్తి, వరి పంటలను కొనుగోలు చేస్తుందన్నారు. కావునా ఈ ప్రక్రియను అందరూ పాటించాలన్నారు. పంట రుణ మాఫీలో ఏవైనా అనుమానులంటే ఏఈఓల ద్వారా నివృత్తి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో విస్తరణ అధికారి టి.గోపినాథ్, రైతులు పద్మ, రోశిరెడ్డి, కిష్టయ్య, వెంకటయ్య, వెంకట్‌రెడ్డి, రామచారి పాల్గొన్నారు.